# అల్లూరి జిల్లాలో హిందీ ప్రతిభారత్న పరీక్ష ఘనంగా

**81 మంది విద్యార్థులు ప్రతిభా పోటీకి హాజరు రాష్ట్రస్థాయి పురస్కారాలకు అర్హత**

**హిందీ ప్రచార సభ, ఐటిడిఏ పరిధి కన్వీనర్ శెట్టి సూరిబాబు**



**సామాన్యుడి అస్త్రంఅల్లూరి:** దంబ్రిగుడ మండలం కించుమండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో హిందీ సేవా సదన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి 'హిందీ ప్రతిభారత్న పురస్కార్' ప్రతిభా పరీక్ష ఈరోజు విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ హై స్కూల్ బాయ్స్, కించుమండ కేంద్రంగా పరీక్షలు జరిగాయి. జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మొత్తం 81 మంది విద్యార్థులు పాల్గొని తమ హిందీ ప్రతిభను చాటుకున్నారు. పరీక్షా నిర్వహణను పర్యవేక్షించిన మండ్యగురు గెన్ను పరీక్షా కేంద్ర ఏర్పాట్లు, పర్యవేక్షణ, నిర్వహణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.గెన్ను శ్రద్ధగా చేపట్టారు. కన్వీనర్ శెట్టి సూరిబాబు ఈ సందర్భంగా హిందీ ప్రచార సభ, ఐటిడిఏ పరిధి కన్వీనర్ శెట్టి సూరిబాబు మాట్లాడుతూ....ఁ"జిల్లా నుండి మంచి సంఖ్యలో విద్యార్థులు హిందీ ప్రతిభ పరీక్షలో పాల్గొనడం హర్షణీయం. హిందీ భాషా అభివృద్ధికి ఇలాంటి పరీక్షలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి" అని పేర్కొన్నారు. ప్రతిభావంతులకు ఆకర్షణీయమైన బహుమతులు హిందీ సేవా సదన్ సంస్థ తరఫున ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో ప్రతిభారత్న పురస్కార్ అవార్డులు అందజేయబడతాయి. బహుమతుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి: ప్రథమ బహుమతి ?5,000 ద్వితీయ బహుమతి 3,000 తృతీయ బహుమతి – ?2,000 అదనంగా, ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికీ సంస్థ తరఫున సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ప్రజా వ్యతిరేకం అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం




**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అరకు నియోజకవర్గంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం వైసీపీ నేతలతో కలిసి అరకు వ్యాలీ మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. 'ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దుర్మార్గపు చర్య" ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైద్య కళాశాలలను ప్రైవేటీకరించాలనే నిర్ణయం పేదల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ప్రమాదకర చర్య అని విమర్శించారు. వైద్య విద్యను అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఒకేసారి 17 ప్రభుత్వ వైద్య కళాశాలలు ఏర్పాటు చేసిన విషయం గుర్తుచేశారు. 20192023 మధ్య 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రజల కోసం వైఎస్సార్‌సీపీ సంకల్పం ఎమ్మెల్యే గారు వివరించారు: 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ జగన్ ఒకేసారి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు శంకుస్థాపన చేశారు. వీటిలో 5 మెడికల్ కాలేజీలు 202324లో ప్రారంభమయ్యాయి. ఫలితంగా అదనంగా 750 ఏం బి బి ఎస్,సీట్లు రాష్ట్ర విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయి. ఈ మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తయితే ప్రజల్లో జగన్ మోహన్ రెడ్డికి అపారమైన ప్రజాదరణ లభిస్తుందని భయపడి, కూటమి ప్రభుత్వం వాటిని పీపీపీ విధానంలో ప్రైవేటీకరించేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ప్రజాభిప్రాయాన్ని గౌరవించి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి "మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందకుండా పోతుంది. అందుకే ఈ నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలి" అని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్య విద్య, ప్రభుత్వ ఆసుపత్రులు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగాలని పట్టు పట్టారు. కోటి సంతకాల కార్యక్రమం రేపు భారీ ర్యాలీ అరకు నియోజకవర్గంలో కోటి సంతకాల సేకరణ పూర్తి కావడంతో, రేపు 10-12-2025 (బుధవారం) ఉదయం 11 గంటలకు అరకు వ్యాలీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి భారీ ర్యాలీగా సంతకాల ప్రతులను పాడేరు లోని అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు కి అందజేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పార్టీకి చెందిన అధ్యక్షులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపిటీసీలు, వైస్ ఎంపీపీలు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం, చాణక్య ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పాంగి చిన్నారావు జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పాలు బూత్ కమిటీ ఇన్చార్జ్ విజయ్ పాంగి ఉమ్మడి విశాఖ జిల్లా ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు కమ్మిడి అశోక్ అరకు వ్యాలీ, డుంబ్రిగూడ, హుకుంపేట మండల అధ్యక్షులు పాంగి.అనిల్.స్వాభీ రామ్మూర్తి, వైస్ ఎంపీపీ కిల్లో రామన్న సర్పంచులు పెట్టెలి సుస్మిత, కిముడు హరి, మాదల బుటికి ఎంపిటీసీలు స్వాభీ రామచందర్, దురియ ఆనంద్ కుమార్, పాపారావు సూపర్ ఎంపీపీలు బాకా సింహాచలం, నరసింహమూర్తి వైసీపీ నాయకులు కొర్ర అర్జున్ రావు, అన్నయ్య విజయ్ కుమార్, గుడివాడ ప్రకాష్, బోయి కిరణ్ కుమార్, శివ, మరియు ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వేదికపై మెరిసిన ఆదివాసీ మహిళల ప్రతిభ

**భారత గర్వకారణంగా నిలిచిన అల్లూరి జిల్లా క్రీడా రత్నం పాంగి కరుణ కుమారి**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** ఆమె విజయానికి ఘన సన్మానం "గిరిజనుల గౌరవం దేశ గౌరవం" అని ఎస్టీ కమిషన్ సభ్యులు కిలో సాయిరాం ప్రశంస అల్లూరి సీతారామరాజు జిల్లా, డిసెంబర్ 09: అంతర్జాతీయ క్రీడా రంగంలో భారత ఆదివాసీ మహిళల ప్రతిభ ఇప్పుడు ప్రపంచం మొత్తాన్ని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా అంధుల మహిళల టీ 20.ప్రపంచ కప్‌ను గెలిపించిన భారత జట్టులో మరుమూల గిరిజన ప్రాంతాల నుంచి వచ్చిన యువ క్రీడాకారిణులు కీలక పాత్ర పోషించడం దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందుతోంది. ఈ మహిళా శక్తిలో వెలుగు నక్షత్రంగా నిలిచింది అల్లూరి సీతారామరాజు జిల్లా పుట్టిన పాంగి కరుణ కుమారి. ప్రపంచ వేదికపై భారత జెండాను ఎగురవేసిన ఆమెతో పాటు, ఒడిశా రాష్ట్రానికి చెందిన జమునారాణి టుడు, పర్భతి మరాండి, ఫూలా సరెన్, బసంతి హన్సా వంటి ట్రైబల్ క్రీడాకారిణుల ప్రతిభ కూడా జాతీయస్థాయిలో చర్చనీయాంశమైంది. కరుణ కుమారి ఇంటికే వెళ్లి ఘన సన్మానం చేసిన ఎస్టీ కమిషన్ సభ్యులు కిలో సాయిరాం ఈ గౌరవనీయ విజయాన్ని పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కిల్లో సాయిరాం స్వయంగా ఆమె ఇంటికి వెళ్లి పుష్పగుచ్చం అందజేసి, దుస్సాలువలతో సత్కరించారు. ఆమె ప్రతిభను అభినందిస్తూ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షులు వంతల పూర్ణ, దారెల సర్పంచ్, పాంగి పాండురంగస్వామి, తెలుగు యూత్ అసెంబ్లీ ప్రెసిడెంట్ ధనైకి రమేష్, కర్జ అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు. "ఆమె విజయం మా గిరిజనుల గౌరవం దేశ గర్వం" : కిలో సాయిరాం సన్మానం సందర్భంగా మాట్లాడుతూ ఎస్టీ కమిషన్ సభ్యులు కిలో సాయిరాం ఇలా పేర్కొన్నారు: "పాంగి కరుణ కుమారి వంటి ఆదివాసీ యువతులు ప్రపంచ స్థాయిలో మెరుస్తూ మా గిరిజనుల ప్రతిభను వెలుగులోకి తెస్తున్నారు. ఆమె విజయానికి మేమంతా గర్విస్తున్నాం. అవసరమైన ఆర్థిక సహాయం సహా అన్ని విధాల మద్దతు అందిస్తాం. ఆమె వంటి యువతులు కొత్త తరానికి స్ఫూర్తి." పేద కుటుంబం నుంచి, అడవుల అంచుల నుంచి వచ్చిన యువతులు ప్రపంచ కప్ స్థాయికి వెళ్లడం అసాధారణమని, వారి కృషి, క్రమశిక్షణ, పట్టుదల దేశానికి ఆదర్శం అని



ఆయన అభినందించారు. "ఆదివాసీ మహిళలు కొత్త తరానికి దీపస్తంభాలు" : వంతల పూర్ణ ఈ సందర్భంగా వంతాల పూర్ణ మాట్లాడుతూ: ఁ "ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే ప్రతిభ ఆదివాసీ మహిళల్లో ఉంది. వారి విజయాలు వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదు ఆదివాసీ సమాజం ఎదుగుదలకు కొత్త వెలుగు. కరుణ కుమారి వంటి యువతులు రాబోయే రోజుల్లో దేశాన్ని మరో మెట్టు పైకి తీసుకెళ్తారు. అని పేర్కొన్నారు. స్ఫూర్తిదాయక ప్రయాణం అంచుల నుండి అగ్రస్థానానికి ప్రపంచ కప్‌ను గెలిచిన ఈ ఆదివాసీ మహిళల కథ సాదారణం కాదు. క్రీడ గురించి తెలియని స్థాయి నుంచి, గ్రామీణ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, అవకాశాల కొరతు ఇలాంటి ఎన్నో అడ్డంకులను దాటి ప్రపంచ వేదికపై నిలవడం నిజంగా ఒక ఆత్మవిశ్వాస చిహ్నం. వారి విజయాలు భారతదేశంలోని లక్షలాది గిరిజన బాలికలకు ఒక వెలుగు దారి చూపుతున్నాయి. భవిష్యత్తు లక్ష్యం దేశానికి మరింత గౌరవం పాంగి కరుణ కుమారి రాబోయే రోజుల్లో మరింత ఎత్తులకు చేరాలని, భారత క్రీడా రంగంలో ఇంకా ఎన్నో పట్టాలు సాధించాలని ప్రజలు, అధికారులు, నాయకులు ఆశిస్తున్నారు.

## సాక్షి చైర్పర్సన్ వైయస్ భారతి రెడ్డి జన్మదినం

**అరుకు ఎంపీ డా. గుమ్మ తనూజ రాణి హృదయపూర్వక శుభాకాంక్షలు**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి సతీమణి, సాక్షి మీడియా గ్రూప్ చైర్పర్సన్ వైయస్ భారతి రెడ్డి జన్మదినం పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా శు భాకాంక్షల వెల్లువ కనిపించింది.అరుకు పార్లమెంట్ సభ్యురాలు డా. గుమ్మ తనూజ రాణి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ, భారతి రెడ్డి ప్రజా సేవలో, సామాజిక రంగ అభివృద్ధిలో చూపుతున్న నిబద్ధతను కొనియాడారు. ప్రేరణగా నిలుస్తున్న స్త్రీ నాయకత్వం ఎంపీ ప్రశంసలు వైయస్ భారతి రెడ్డి అనేక సేవా కార్యక్రమాలకు, ముఖ్యంగా మహిళల సాధికారత, విద్యారంగం, ఆరోగ్య సేవల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ముందంజలో నిలుస్తున్నారని ఎంపీ తనూజ రాణి అభిప్రాయపడ్డారు. ఆమె కేవలం రాజకీయ కుటుంబాన్ని నడిపే నాయకురాలిగానే కాకుండా, మీడియా రంగంలోనూ తన ప్రత్యేక ఒరవడితో ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న మహనీయురాలని ఎంపీ పేర్కొన్నారు. సేవసంకల్పానికి గుర్తుగా శుభాకాంక్షలు "వైయస్ భారతి రెడ్డి దూరదృష్టి, సమాజ సేవపై ఉన్న అనురక్తి రాష్ట్ర అభ్యున్నతికి విలువైన దోహదం చేస్తోంది. ప్రజల అభిలాషలు, ఆశయాల్ని నెరవేర్చే మార్గంలో ఆమె మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను" అంటూ అరుకు ఎంపీ డా. తనూజ రాణి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

## పవన్ కళ్యాణ్ లాంటి నిజాయితీ నాయకుడు అరుదు ఆయనతోనే అభివృద్ధి సాధ్యం

**జానపద కళలు సృజనాత్మకత అకాడమీ చైర్మన్, డా. వంపూరు గంగులయ్య**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి పారదర్శక పాలనతో రాష్ట్రానికి కొత్తదనం వచ్చిందని, నిజాయితీ పరుడైన నాయకుడు బాధ్యతల్లో ఉంటే వ్యవస్థలు ఎలా మారుతాయో పవన్ కళ్యాణ్ గారు నిరూపిం చారని జానపద కళలు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డా. వంపూరు గంగులయ్య పేర్కొన్నారు. అవినీతి పరంపరను చెరిపేసిన పవన్ కళ్యాణ్ పరిపాలన డా. గంగులయ్య మాట్లాడుతూ పూర్వ ప్రభుత్వాల కాలంలో పంచాయతీరాజ్ శాఖలో విస్తృత స్థాయిలో అవినీతి రాజ్యమేలిందని విమర్శించారు. ఒకప్పుడు పంచాయతీ సెక్రటరీల బదిలీలకు, ప్రమోషన్లకు కూడా భారీ లంచాలు వసూలు చేసే పరిస్థితి నెలకొన్నదని, చిన్నపాటి ఉద్యోగికి కూడా 'టారిఫ్ కార్డు' లా రేట్లు నిర్ణయించిన కాలం ప్రజలు మరచిపోలేరని అన్నారు. "పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బూడి ముత్యాలనాయుడు మంత్రులుగా ఉన్న సమయంలో పంచాయతీరాజ్ శాఖ అవినీతి కంపు మారుమోగింది. 10 వేల ప్రమోషన్లకు కూడా రేట్లు పెట్టిన అన్యాయం అందరికీ తెలిసినదే" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఉద్యోగికి న్యాయం చేసిన తొలి మంత్రి పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత పంచాయతీ సెక్రటరీ నుంచి ఎంపీడీవో స్థాయి వరకు ప్రతి ఉద్యోగికి పూర్తి పారదర్శకతతో ప్రమోషన్లు ఇచ్చిన విధానం రాష్ట్రంలో నూతన చరిత్రను సృష్టించిందని డా. గంగులయ్య ప్రశంసించారు."ఏ ఒక్క లంచం లేకుండా, ఏ ఒక్క రాజకీయ ఒత్తిడి లేకుండా పూర్తిగా అర్హతల ఆధారంగా ప్రమోషన్లు ఇవ్వడం ఒక విప్లవం. ఇలాంటి నిజాయితీ గల మంత్రి ఉండటం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలంతా గర్వించదగ్గ విషయం" అని అన్నారు. ప్రజలు ఆశించిన మార్పు ఇదే పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న ప్రతి నిర్ణయం ప్రజల ప్రయోజనం కోసం వ్యవస్థల శుద్ధీకరణ కోసం ఉద్యోగులకు న్యాయం కోసం అన్నారు. "ప్రజలు ఏళ్ల తరబడి ఆశించిన మార్పు ఇదే. పారదర్శక పాలనకు పవన్ కళ్యాణ్ ఒక ప్రతీక. ఇలాంటి నాయకుడు రాష్ట్రానికే కాదుదేశానికే వరం" అని అభిప్రాయపడ్డారు. అభివృద్ధి దిశగా రాష్ట్రం అడుగులు డా. వంపూరు గంగులయ్య పేర్కొంటూ...."నిజాయితీ, నీతి, సేవాభావం కలిగిన నాయకుడు పాలనలో ఉంటే రాష్ట్రమంతా ఎలా మారుతుందో పవన్ కళ్యాణ్ చూపిస్తున్నారు. ఇలాంటి నాయకత్వం దేశానికే ఆదర్శం" అని హర్షం వ్యక్తం చేశారు.

## అల్లూరి జిల్లాలో రవాణా శాఖ దూకుడు

**నిబంధనల ఉల్లంఘనపై ఉక్కుపాదం వారం రోజుల తనిఖీల్లో 12 వాహనాలకు రూ.80,330 జరిమానాలు**

**అధిక ప్రయాణికులు అధిక చార్జీలు ఫిట్‌నెస్ లేని మూడు జీపులు సీజ్**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రతిష్ఠ, ప్రజల ప్రాణ భద్రతను కాపాడే లక్ష్యంతో రవాణాశాఖ కఠిన చర్యలకు పాల్పడింది. జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్, జిల్లా రవాణాశాఖ అధికారి కే.వి. ప్రకాష్ రావు ఆదేశాల మేరకు గత వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా విస్తృత స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ప్రమాదాల నివారణకు, రవాణా నిబంధనల అమలుకు చేపట్టిన ఈ తనిఖీలు తీవ్ర అవకతవకలను వెలికితీశాయి. చోడవరంపాడేరు మార్గంలో ప్రయాణికుల భద్రతను పూర్తిగా విస్మరిస్తూ నడుస్తున్న జీపులపై అధికారులు దృష్టి సారించారు. అధిక ధరలు వసూలు చేయడం, గరిష్ట సామర్థ్యాన్ని మించి ప్రయాణికులను ఎక్కించడం, ఫిట్‌నెస్ లేకుండా వాహనాలను నడపడం వంటి తీవ్రమైన ఉల్లంఘనలు బయటపడ్డాయి. ఈ నేపథ్యంలో 12 వాహనాలకు మొత్తం రూ.80,330 జరిమానాలు విధించగా, అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో నడుస్తున్న 3 జీపులను స్వాధీనం చేసి పాడేరు ఏపీఎస్ఆర్టీసీ డిపోకు తరలించారు. ఈ చర్యలు ప్రయాణికుల భద్రతను పరిరక్షించడమే కాకుండా, రోడ్డు ప్రమాదాల నిరోధంపై ప్రభుత్వ దృష్టిని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఈ ప్రత్యేక తనిఖీలను పర్యవేక్షించిన జిల్లా ఏఎంవిఐ సి.హెచ్. సాయి రమేష్ మాట్లాడుతూ "ప్రజల ప్రాణభద్రతే మా ప్రాధాన్యం. ఫిట్‌నెస్ లేకుండా, నిబంధనలు పాటించకుండా నడిచే వాహనాలపై ఎలాంటి రాజీ ఉండదు. ఈ డ్రైవ్ కొనసాగుతుంది" అని హెచ్చరించారు.రవాణాశాఖ చేపట్టిన ఈ చర్యలు జిల్లాలోని ప్రయాణికులకు భద్రతా భరోసా కల్పిస్తుండగా, వాహనదారులకు కఠిన హెచ్చరికగా నిలిచాయి.

# మన్యం వీరుడికి, మహానాయకుడికి ఘన నివాళి

**గిరిజన హక్కుల పరిరక్షణకు ఏకతాటిపైకి రావాల్సిన అవసరం తీవ్రం ఆదివాసి విలేకరుల సంఘం అధ్యక్షుడు తాంగుల మహేశ్వరరావు**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి:** ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికల్లో భాగంగా, సంఘం అధ్యక్షుడు తాంగుల మహేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం నాడు నూతన కార్యవర్గ సభ్యులు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేశ్వరరావు మాట్లాడుతూ "ఆదివాసి విలేకరుల సంఘం ఏర్పాటు గిరిజనుల సాధికారతకు కీలక మలుపు. హక్కుల పరిరక్షణ కోసం ఇక ఒకే వేదికపైకి రావాల్సిన సమయం ఆసన్నమైంది" అని పేర్కొన్నారు. హక్కులకు చట్టాలు ఉన్నా అమలు లోపిస్తోంది ఆయన మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ హక్కులు, చట్టాలు స్పష్టంగా ఉన్నప్పటికీ వాటిని పటిష్టంగా అమలు చేయడంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రజాపాలకులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. "మన ?క్కులు కాగితాల మీదే కాక, నేలమీద అమలులోకి రావాలంటే పోరాటం తప్పదు" అని ఆయన స్పష్టం చేశారు.ఆదివాసీల ఏకతాయే మార్పుకు దారితీస్తుంది గిరిజన ప్రాంతంలో ఇతర రంగాల మాదిరిగా పాత్రికేయ రంగంలో కూడా ఆదివాసీలు ఏకమవ్వాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అలాగే మన్యంలో ఆదివాసుల అమాయకత్వాన్ని ఉపయోగించుకుని బినామీ వ్యవస్థను పెంచిపోషిస్తున్న నేటి పాలకులను ప్రజలు జాగ్రత్తగా ప్రశ్నించాల్సిన అవసరాన్ని వివరించారు. బలోపేతమైన ఆదివాసీ మీడియా అవసరం భవిష్యత్తులో ఆదివాసి పాత్రికేయ రంగాన్ని బలోపేతం చేయడానికి అన్ని గిరిజన ప్రాంతాల్లో పర్యటించి, ప్రతి మండలంలో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. "మన హక్కుల కోసం మనమే ముందడుగు వేయాలి. పోరాటం చేస్తేనే పరిరక్షణ సాధ్యం" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు ఈ కార్యక్రమంలో గండేరు పారిజాతం (గౌరవ అధ్యక్షులు), కొర్ర కృష్ణారావు (కార్యదర్శి), పాంగి రాంబాబు (ట్రెజరర్), శ్రీహర్ష జనపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మ్యూజియం పనులు వేగవంతం చేయండి

**అదనపు లక్ష ఎకరాల కాఫీ తోటలకు 222 కోట్ల మంజూరు**





**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏం. ఏం. నాయక్ చింతపల్లి, డిసెంబర్ 9: జనవరి 15 నాటికి మ్యూజియం నిర్మాణం పూర్తి చేయాలి,జనవరి నుంచి మ్యూజియం లోపల చేయవలసిన పన్నులు అని సరవేగంగా పూర్తి చేయాలి, మ్యూజియం లో ఆదివాసీల జీవన విధానం, వారి సంస్కృతి ఉట్టిపడేలా ఉండాలి, అదేవిధంగా ఆదివాసీలు ఈ దేశ స్వాతంత్ర్యం కోసం వారి చేసిన కృషి కూడా భావితరాలకు అర్థం అయ్యేవిధంగా తీర్చి దిద్దాలి, మ్యూజియం లో పెట్టె ప్రతి అంశం పూర్తిగా సమీక్షించి వివాదాలకు తావులేకుండా చేయాలి, మ్యూజియం లో ఎక్కువగా రంగులను తక్కువగా ఉపయోగించి ఎక్కువ నమూనాల రూపం లో పెట్టాలి. ఈ మ్యూజియం మన రాష్ట్రంలోనే తొలి ఆదివాసీల మ్యూజియం దీని నిర్మాణం లోను మరియు అక్కడ నిక్షేపించే సమాచారం లోనూ చాల జాగ్రత్తగా పరిశీలించి పూర్తి చేయాలి. మ్యూజియం నిర్మాణం విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నాయని తెలిపారు. అనంతరం చింతపల్లి ఎక్కువ పల్పింగ్ యూనిట్ని సందర్శించారు. అల్లూరి జిల్లాలో రాగల ఐదు ఏళ్లలో లక్ష ఎకరాల్లో కాఫీ తోటలు పెంపొందించేందుకు 222 కోట్లు నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. 75 ఎకరాల్లో కాఫీ తోటల పునరుద్ధరణ చర్యలు చేపడుతాం. గిరిజన కాఫీ రైతులకు లాభాలు అర్జించేందుకు గిరిజన సంక్షేమ శాఖ పనిచేస్తుంది. చింతపల్లి ఎకోపాల్పింగ్ యూనిట్లో 1600 మెట్రిక్ టన్నుల కాఫీ పండ్ల సేకరణ లక్ష్యంగా చేసుకోవడం జరిగింది. కాఫీ పండ్ల ధరలు పెంచాం, కిలో రూమ్ 70 రూపాయలకు కొనుగోలు చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ చీఫ్ వసంత, టీ.సి.ఆర్.అండ్ టి. ఎమ్. ఇడి. మందరాణి, ఐ టీ డి ఏ అసిస్టెంట్ ప్రోజెక్ట్ అధికారి ఎం.వెంకటేశ్వరావు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డేవిడ్ రాజు చింతపల్లి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జేఈ యదా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమిలో కుంపట్లకు కారణం ఎవరు

**తూర్పుగోదావరి జిల్లా స్ట్రింగర్ నిడదవోలు**

**ఏ పార్టీ అధికారంలో ఉన్న ఆ నలుగురిదే హవా...?**

**కూటమికి టీడీపీ దూరంగా ఉండడానికి కారణం ఏమిటి..?**









**సామాన్యుడి అస్త్రం నిడదవోలు :** నిడదవోలు కూటమి లో విభేదాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి తప్ప ఎక్కడ సమసి పోవడం లేదు.. కూటమి అభ్యర్థిగా దుర్గేష్ ను ప్రకటించిన తర్వాత టిడిపి శ్రేణులు ఒకింత అసహనం ప్రదర్శించినప్పటికీ తిరిగి అధినేత ఆదేశాల తో దుర్గేష్ గెలుపుకు టిడిపి శ్రేణులు అహర్నిశలు కృషి చేశాయి. అయితే దుర్గేష్ ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం మంత్రి పదవి కూడా వరించడంతో నిడదవోలుకు మంచి రోజులు వచ్చాయని ప్రజలు కూడా సంతోషపడ్డారు. అయితే అక్కడి నుంచే విభేదాలు ప్రారంభమయ్యాయి. టిడిపి శ్రేణులు తమను కలుపుకోవడం లేదంటూ ఆరోపణలు మొదలుపెట్టారు. దానికి ఉదాహరణగా కూటమి ప్రభుత్వం తిరిగి ప్రారంభించిన అన్నా క్యాంటీన్ల ప్రారంభోత్సవానికి తమను ఆహ్వానించలేదని టిడిపి శ్రేణులు మొత్తం ఆ కార్యక్రమానికి దూరంగా ఉన్నాయి. ఇదిలా సాగుతూ ఉండగా వైసీపీ శ్రేణులు మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి సన్నాహాలు చేస్తుండడంతో, జనసేన నేతలు ఆపరేషన్ ఆకర్ష్ ప్రారంభించారు. దీనిలో భాగంగా గతంలో వైసిపి ప్రభుత్వంలో హవ కొనసాగించిన కొంతమంది కౌన్సిలర్లను జనసేన పార్టీలోనికి చేర్చుకోవడంతో టిడిపి ఒక్కసారిగా భగ్గుమంది.. కనీసం తమకు సమాచారం లేకుండా వైసిపి కౌన్సిలర్లను ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించింది. ఇప్పటివరకు వార్డుల్లో తమ కార్యకర్తలను నాయకులను అనేక ఇబ్బందులకు గురిచేసిన ఆ కౌన్సిలర్లను తిరిగి కూటమిలో చేర్చుకుంటే, వారితో కలిసి మేము పని చేయాలా అంటూ అసహనం వ్యక్తం చేశారు. ఇక అప్పటినుండి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు టిడిపి శ్రేణులు జనసేన చేస్తున్న కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నాయి. ఇటీవల జరిగిన మున్సిపల్ వజ్రోత్సవ వేడుకల్లో కూడా టిడిపి శ్రేణులు ఎవరు కానరాలేదు. దీనికి కారణం వైసీపీలో హవా చాటిన ఆ నలుగురు తిరిగి ఈ ప్రభుత్వంలో కూడా హడావిడి చేస్తుంటే తాము చూస్తూ భరించలేమనేది కార్యకర్తల మనసులోని మాట. ప్రస్తుత నిడదవోలు పట్టణ జనసేన పార్టీ షాడో వైసిపి పార్టీ లాగా ఉందని, మొదటినుంచి కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు లేకపోగా, వారి స్వలాభం కోసం పార్టీ మారిన కౌన్సిలర్లకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, తమను పూర్తిగా పక్కకు పెట్టేస్తున్నారని జనసేన కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. కూటమిలో ఇన్ని విభేదాలు జరుగుతున్నప్పటికీ దానిని వైసిపి క్యాష్ చేసుకోలేక పోతుంది. ప్రస్తుత వైసిపి ఇన్చార్జ్ శ్రీనివాస్ నాయుడు నిడదవోలులో అప్పుడప్పుడు మాత్రమే దర్శనం ఇస్తుండడం, పార్టీ అధిష్టానం ప్రకటించిన కార్యక్రమా లను పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం, కూటమి మధ్య విభేదాలను ఉపయోగించుకుని ప్రజలకు చేరువ అవడం వంటి పనులు చేయడానికి ప్రస్తుత వైసీపీలో ఏ నాయకుడు సిద్ధంగా లేనట్టు తెలుస్తుంది. కేవలం ప్రస్తుత ఇంచార్జి శ్రీనివాస్ నాయుడు వల్లే 2024 ఎన్నికల్లో వైసిపి ఓటమి పాలు అయిందని, అధికారంలో ఉన్నప్పుడు కూడా ప్రజలకు అందుబాటులో లేకుండా, అధికారం కోల్పోయాక కార్యకర్తలకు కూడా అందుబాటులో లేకుండా ఉండడం వైసిపి కార్యకర్తలు జీర్ణించు కోలేకపోతున్నారు. కానీ జగన్ పై ఉన్న అభిమానంతో చేసేదేమీ లేక మౌనం వహిస్తున్నారు. ఈలోగా పార్టీ మారిన వైసీపీ నేతలు వల్ల కూటమిలో కుంపట్లూ తారా స్థాయికి చేరుకున్నాయనేది ప్రజల మాట.

## సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏ ఎం సి చైర్మన్ లచ్చిరాం నాయక్

**దేశ ప్రజాస్వామ్య బలపాటుకు చేసిన సేవలు చిరస్మరణీయమని అభినందన**



**సామాన్యుడు అస్త్రం ఖమ్మం :** ఏన్కూర్ మండల మార్కెట్ చైర్మన్ లచ్చిరాం నాయక్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశ రాజకీయ చరిత్రలో సోనియా గాంధీ కీలక నాయకురాలిగా నిలిచారని, సంక్షోభకాలం లో పార్టీని ఏకతాటిపైకి తెచ్చి ప్రజాస్వామ్య బలపాటుకు చేసిన కృషి విశేషమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సంక్షేమ విధానాల కోసం ఆమె చూపిన కట్టుబాటు తరతరాలకు ఆదర్శమని అన్నారు. అమ్మగా, నాయకురాలిగా, ప్రజాసేవకు రాలిగా సోనియా గాంధీ ప్రేరణదాయకమైన వ్యక్తిత్వమని పేర్కొన్న లచ్చిరాం నాయక్, ఆమెకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, ఆనందం కలగాలని ఆకాంక్షించారు.

## ఆదిలాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ గా విక్కీ యాదవ్



**సామాన్యుడి హస్త్రం నిజామాబాద్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ గా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విక్కీ యాదవ్ ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తనను ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ గా నియమించిన జాతీయ కార్యదర్శి రాష్ట్ర ఇంచార్జ్ ఖలీద్ కి, రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మిరపలో సస్యరక్షణ చర్యలు తప్పనిసరి:

**వైరా కేవీకే శాస్త్రవేత్తల సూచనలు**



**సామాన్యుడు అస్త్రం ఖమ్మం :** ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మిరప పంటను ఆశించే చీడపీడల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, సకాలంలో తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వైరా కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) శాస్త్రవేత్తలు సూచించారు. ప్రధానంగా మిరపలో ఎండు తెగులు, నల్ల తామర పురుగు ఉధృతి కనిపించే అవకాశం ఉన్నందున రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని వారు కోరారు.?ఎండు తెగులు సోకిన మొక్కలు పసుపు రంగులోకి మారి ఎండిపోతాయని, కాండం లోపల గోధుమ రంగు చారలు ఏర్పడతాయని శాస్త్రవేత్తలు తెలిపారు. దీని నివారణకు లీటరు నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ లేదా 2.5 గ్రాముల కాపర్ హైడ్రాక్సైడ్ కలిపి మొక్కల మొదళ్లలో పోయాలని సూచించారు. జీవ నియంత్రణలో భాగంగా పశువుల ఎరువు, వేపపిండి మిశ్రమంలో వృద్ధి చేసిన ట్రైకోడెర్మా విరిడిని సాళ్లలో చల్లుకోవాలన్నారు.?అలాగే నల్ల తామర పురుగు నివారణకు ఎకరానికి 25-35 నీలి రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేయాలని, లీటరు నీటికి 5 మి.లీ బవేరియా బాసియానా లేదా లెకానిసిలియం లెకాని కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. ఉధృతి ఎక్కువగా ఉంటే వారం వ్యవధిలో ఫిప్రోనిల్, ఇమిడాక్లోప్రిడ్, స్పైనోసాడ్, స్పైరోటెట్రామాట్, టోల్ఫెన్ పైరాడ్ వంటి రసాయన మందులను మార్చి మార్చి పిచికారీ చేయాలని సూచించారు.?అనంతరం కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె. సుచరిత దేవి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల బృందం మేడా ధర్మారావు ఆయిల్ పామ్ తోటను సందర్శించింది. తోటలో కొమ్ము పురుగు వ్యాప్తిని పరిశీలించి, నివారణ చర్యలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు జె. హేమంత్ కుమార్, టి. పావని, వి. చైతన్య, వ్యవసాయ విస్తరణ అధికారి లహరి తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా నడుస్తున్న బిజెపి ప్రచారం






**సామాన్యుడి అస్త్రం జనగామ** నర్మెట గ్రామ పంచాయతీ బిజెపి సర్పంచ్ అభ్యర్థి అనందాస్ నాగరాజు నాగరాజు మాట్లాడుతూ నర్మెట గ్రామాభివృద్ధి నా లక్ష్యం అని మండల బీజేపీ సర్పంచ్ అభ్యర్థి నాగరాజు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో ప్రజలతో ఆయన మాట్లాడుతూ నర్మెట గ్రామ సర్పంచ్ గా ఉంగరం గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి గెలుపించగలరు అని కోరారు. గ్రామంలో నెలకొన్న బస్టాండ్ మరియు మహిళలకు మూత్రశాలలు సమస్యలను పరిష్కరిస్తానని, అదర్శ గ్రామంగా జిల్లాలో మొదటిగా ఉండేట్లు చూస్తానని అన్నారు. వృద్ధుల కోసం, యువతకోసం, మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బైరగోని ఆంజనేయులు గౌడ్ మండల మాజీ అధ్యక్షులు రంగు మురళి గౌడ్ మహిళా మోర్చా అధ్యక్షురాలు కొంపెల్లి అశ్విని మనకి బాత్ అధ్యక్షుడు గంగా గాల్ రెడ్డి పాతూరి నారాయణరెడ్డి బొక్క సునీల్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

